

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,8 డిశంబర్ 2025

8 పేజీలు


### ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనలో

## భాగస్వామ్యులు కావాలి

- శారీరక దృఢత్వం,మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలి
- రాష్ట్ర విద్యుత్ శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్






**తణుకు,మేజర్‌న్యూస్:** తణుకు చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆదివారం తణుకు రన్నర్స్ సొసైటీభాగస్వామ్యంతో స్థానిక శాసనసభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించినతణుకురోడ్డు రన్10కె,5కె, 3కె కార్యక్రమానికి ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తణుకు రోడ్డురన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్పీఅద్నాన్ నయీం అస్మీ,తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ భానో, మున్సిపల్ కమిషనర్‌టి.రామ్‌కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్రమోదీ సంకల్పించిన ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తణుకు రన్నర్స్ సొసైటీ భాగస్వామ్యంతో ఇంత పెద్దపెద్ద ఎత్తున తణుకు రోడ్డురన్ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైజాగ్‌లో దేశంలో ఎక్కడా జరగని విధంగా 5లక్షల మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించు కోవడంజరిగిందన్నారు. ముఖ్యమంత్రి సంకల్పించిన ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్షసాధనకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.ప్రతిఇల్లు,గ్రామం,పట్టణం పరిశుభ్రంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం అన్నారు.

ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం కేటాయించాలన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తణుకు రోడ్డురన్ కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతిఒక్కరు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలన్నారు.

- తరువాయి 2లో..

## సవాల్‌గా డయాఫ్రం వాల్

- ఇప్పటికే 75 శాతం పూర్తి - మిగిలిన పని మూడు నెలల్లో
- సమాంతరంగా బట్రస్ డ్యాం పనులు - ప్రధాన డ్యాం నిర్మాణానికి ఇవే కీలక



**ఏలూరు,సూర్యప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పనులలో అత్యంత కీలక మైన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. గతంలో నిర్మించిన డయాఫ్రమ్ వాల్ గోదావరి భారీ వరదల్లో దెబ్బతింది. పోలవరం ప్రాజెక్టు ఆథారిటీతో పాటు దేశీయ నిపుణులు దీనిని స్వయంగా పరిశీలించారు.అఖరికివిదేశీ నిపుణులు బృందం పరిశీలన తరువాత కొత్త డయా ఫ్రమ్‌వాల్ నిర్మించాలని సూచింది.దీనికికేంద్రం సానుకూలంగా స్పందించి రెండో విడత సుమారు 950 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉండటం,ఇదే ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పూర్తి చేయడానికి చేయూత నిచ్చింది.

**- డయాఫ్రం వాల్ కీలకం -**ప్రాజెక్టు నిర్మాణంలో డయా ఫ్రం వాల్ నిర్మాణం అత్యంత కీలకం. ప్రధాన డాం నిర్మాణం ప్రారంభం కావాలంటే తోలుత దీని నిర్మాణం పూర్తి చేయాలి.2014-19 మధ్య అప్పటి ప్రభుత్వం డయా ఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభించినప్పటికి 2019-24 మధ్య ఈ వాల్ దెబ్బతినడం తో అటు ప్రాజెక్టు నిర్మాణం సంపూర్తి కావడానికి అదనపు సమయం పట్టింది.దీనిపై కూటమి నేతలు, వైసీపీ నేతలు మధ్య చాన్నాళ్ళు మాటల యుద్ధం సాగింది. గతంలో సీఎం హెూదాలో చంద్రబాబు ప్రాజెక్టు పనులు చురుగ్గా సాగేలా ప్రతి సోమవారం ప్రాజెక్టు సందర్శించే వారు. సీఎం గా జగన్మోహన్ రెడ్డి పలు మార్లు ప్రాజెక్టు సందర్శించి పనులు పురోగతి ని సమీక్షించారు.అయితే ప్రాజెక్టు పనులు ముందుకు తీసుకొని పోవడంలో ఒకింత జాప్యం జరిగింది. టీడీపీ హయాంలో 72శాతం అదే వైసీపీ హయాంలో కేవలం రెండు శాతం పనులే జరిగాయని మంత్రి నిమ్మల రామానాయుడు ఇటీవల ప్రాజెక్టు పనులు పరిశీలనప్పుడు ప్రకటించారు.

**- ప్యానళ్ల వారీగా డయాఫ్రం వాల్ నిర్మాణం -** రెండో సారి నిర్మిస్తున్న డయాఫ్రం వాల్ నిర్మాణంలో కాంటాక్ట్ ఏజెన్సీ, ఇంజినీర్లు అనుకున్న మేరకు పనులు పరుగులు

- తరువాయి 2లో..

### దళిత నేతలతో కలిసి నత్తరామేశ్వరంలో

## నమూనాలు పరిశీలన

రూ.20 లక్షల సొంత నిధులతో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్న విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో వున్న భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాములు విగ్రహం స్థానంలో మరింత ఉన్నతమైన విగ్రహం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముందుకు వచ్చారు. తాను ఎమ్మెల్యే అయిన దగ్గరనుండి ఈసెంటర్లో అధునాతన విగ్రహంఏర్పాటు చేయాలని అనుకున్నా నని 20 లక్షలతో నూతన విగ్రహం ఏర్పాటు చేస్తానని నాయకర్ తెలిపారు. దీనిలో భాగంగా 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహం

- తరువాయి 2లో..



### హెచ్ఐవి బాధితుల పట్ల

## మానవత్వంతో మెలగాలి

- ధర్మారావు ఫౌండేషన్‌చే పౌష్టికాహారం, నిత్యాసరాలు పంపిణీ చేసిన మంత్రి 'నిమ్మల'

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** సమాజంలో హెచ్ఐవి బాధితుల పట్ల మానవత్వం, ప్రేమానురాగాలతో మెలగాలని,వారి పట్ల వివక్షత చూపవద్దని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని పాలకొల్లులో లైన్స్ కమ్యూనిటీ హాల్ నందు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు ఉచిత పౌష్టికాహారం, నిత్యవసర సరుకుల బ్యాగులను ఆయన అందించిన కార్యక్రమంలో మాట్లాడారు. తన తండ్రి పేరిట ఏర్పాటుచేసిన ధర్మారావు ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు జరిపే అదృష్టం కలిగిందన్నారు.

- తరువాయి 2లో..

### సీఎం రమేష్‌ను పలువురు ఎంపిలతో కలిసి పరామర్శించిన

## ఎంపీ పుట్టా మహేష్



**కడప/ఏలూరు,మేజర్‌న్యూస్ :** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌ను ఆదివారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం పొట్లదుర్తి గ్రామంలో సీఎం రమేష్ మాతృమూర్తి కొద్ది రోజుల క్రితం మరణించగా ఇవాళ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పరామర్శించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రమేష్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల నిమిత్తం ఢిల్లీలో ఉన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు పలువురు ఎంపీలు తమ సహచర ఎంపీ సీఎం రమేష్ ను పరామర్శించేందుకు ప్రత్యేకంగా కడప వచ్చారు. వీరిలో

- తరువాయి 2లో..

# ఘనంగా కుంతీదేవి ఉత్సవాలు



**గోపాలపురం,మేజర్‌న్యూస్ :** మండల ప్రధాన కేంద్రమైన గోపాలపురంలోని పెద్దగూడెంలో శ్రీ కుంతీదేవి అమ్మవారి వార్షిక మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.ఉత్సవాలను పురస్కరించుకుని గరగ నృత్యాలు, విచిత్ర వేషధారణలు, డప్పు వాయిద్యాలు వంటివి నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సమాజంలోని కేవలం మాల కులస్తులు మాత్రమే కుంతీదేవి ఉత్సవాలను పూర్వకాలం నుండి సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటూ ఉంటారు. దీనికి సంబంధించి పూర్వీకులు ఒక పురాణ గాధను చెబుతూ ఉంటారు. కురుక్షేత్ర సంగ్రామం అనంతరం పాండవుల తల్లి పాండురాజు భార్య అయిన కుంతీదేవిని సమాజంలోని అష్టాది వర్ణముల వారు చేరదీయలేదు. దీంతో మానసిక వేదనకు గురైన కుంతీదేవి మాలల ఇండ్లకు చేరిందని చెబుతారు. తమ ఇంటికి వచ్చిన కుంతీదేవిని ఆ కులస్తులు ఆడబిడ్డగా భావించి చేరదీసారనేది గ్రామాల్లోని ప్రజల అభిప్రాయం. అత్తవారి ఇంటి దగ్గర ఉండే అమ్మవారిని ఉత్సవాల సందర్భంగా పుట్టింటి వారింటికి తీసుకురావడం ఆనవాయితీ. కాలనీ మధ్యలో అమ్మవారికి తాత్కాలికంగా నివాసయోగ్యం ఉండే పూరి గుడిసె ఏర్పాటు చేస్తారు. అక్కడ చిన్న గుంట తవ్వి దానిపై అమ్మవారిగా భావించిన కొత్త కుండను పెట్టి పసుపు రాసి కుంకుమ బొట్లు పెడతారు. దానిపై కొత్త చేటను బోర్లిస్తారు. ప్రతినిత్యం ఉదయం సాయంత్రం సమయంలో ఆవు పేడతో పరిసరాలను అలికి ముగ్గులు పెట్టి ధూప దీప నైవేద్యాలు సమర్పించి దాని చుట్టూ ప్రదక్షిణలు చేసి జానపద గీతాలు ఆలపిస్తారు. ఈ తరహాలో సుమారు నెలరోజులు పూజలు చేస్తారు. అనంతరం ఒక శుభ ముహూర్తంన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి ఒక కొత్త బుట్టలో కుంతీదేవి అమ్మవారి మట్టితో తయారు చేసిన ఉత్సవ విగ్రహాన్ని నందీశ్వరుడు ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగిస్తారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, విచిత్ర వేషధారణలు బాణాసంచా కాల్పుల నడుమ అమ్మ వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుగుతుంది. అనంతరం అమ్మవారిని గ్రామంలోని ఊర చెరువులో నిమజ్జనం చేయడంతో పండుగ పూర్తయినట్లు అవుతుంది.

## సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛ సముద్ర తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆదివారం సేవా కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని కాకినాడ ఎన్టీఆర్ బీచ్‌లో నిర్వహించారు. 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా విడిపోయి జలచరాలకు ఇబ్బంది కలిగించే ప్లాస్టిక్ స్పూన్ లను, వలముక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను, గాజు బాటిల్లను సేకరించారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ఆవరణ వ్యవస్థను రక్షించాలని తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ విషయమై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని అన్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు.ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలలోకి తీసుకువెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్



బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

# పాడేరులో ఛలో కలెక్టరేట్

**– తరలివెళ్ళిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ బృందం**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం మండలం నర్సాపురం మెటల్ క్వారీపై అధికారులు దోబూచులాట తెల్పి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 8వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు తరలివెళుతున్నామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆదివారం తెలిపారు. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని నర్సాపురం సమీపంలో నల్లరాయి క్వారీవల్ల నష్టపోతున్న గిరిజన బాధితులకు న్యాయం చేయాలని అడిగినందుకు బాధితులపైన, అలాగే వారికి అండగా నిలబడిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులపైన దాడులుచేయడం, ఫిర్యాదు చేసిన కుటుంబాన్ని వెలివేయడాన్ని నిరసిస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పాడేరు కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన తెలియజేస్తున్నట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ బృందం ఆదివారం పాడేరు జిల్లా కేంద్రానికి తరలి వెళుతున్నామన్నారు. నరసాపురం నల్లరాయి క్వారీ అంతా నల్లరాజ్యం ముసుగులో నడుస్తుందని, అన్నిరకాల అనుమతులు ఉన్నాయనే సాకుతో మైనింగ్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్, మైనింగ్ మాఫియాకు కొమ్ము కాస్తూ, ఆదివాసీ బాధితులపై కక్షపూరితంగా దాడులు చేస్తూ, నష్టపోతున్న బాధితులకు అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమం చేస్తున్న బాధితులపైన, వారికి అండగా నిలబడిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులపైన కక్షపూరిత దాడులు చేస్తూ, పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తూ ఈ సమస్యను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ విషయంలో అధికారులు జిల్లా కలెక్టర్‌కు తప్పుడు నివేదికలు ఇస్తూ సమస్యలు ఏమీ లేవంటూ తప్పించుకు ంటున్నారని, వీటన్నింటికీ కారకులైన అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమారం శాంతియుత నిరసన తెలియజేస్తున్నామని, ఈ కార్యక్రమానికి మద్దతుగా ఆదివాసీలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. రంపచోడవరం నియోజకవర్గంలో విచ్చలవిడిగా నడుస్తున్న మైనింగ్ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, జిల్లా అధ్యక్షులు తీగల బాబూరావు, మోడిద నూకరాజు, చోడి ఏడుకొండలరావు, ప్రదీప్ కుమార్ దొర, ప్రసాద్, పురుషోత్తం, గంగరాజు ఉన్నారు.

### ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధనలో భాగస్వామ్యులు కావాలి

మొదటిపేజి తరువాయి

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఒక నెలరోజుల పాటు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిరోజు యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా తణుకు రోడ్‌రన్ స్ఫూర్తితో ప్రతిరోజు యువత ఫిట్నెస్ కోసం కొంత సమయాన్ని కేటాయించాలన్నారు.శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తణుకు రన్నెర్స్ సొసైటీ ఆధ్వర్యంలో 3కె, 5కె, 10కె విభాగాల్లో ఈరోడ్ రన్ నిర్వహించుకోవడం జరిగిందన్నారు. తణుకు పట్టణం క్లీనర్, గ్రీనర్, హెల్దీయర్ గా ఉండటంతోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రెండవసారి నిర్వహించుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం 2,500 మంది యువత ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సాధనకు ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. తణుకు రోడ్డు రన్ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, రోడ్ రన్ నిర్వాహకులు విశ్వతేజ,సాయిదీప్తి,కృష్ణకిరణ్, వినయ్‌పవన్ పాల్గొన్నారు.

## సవాల్‌గా డయాఫ్రం వాల్

మొదటిపేజి తరువాయి

పెట్టిస్తున్నారు. సుమారు 1750 మీటర్ ల పొడవున డయాఫ్రం వాల్ నిర్మించాలిసి ఉండగా ఇప్పటి వరకు 950 మీటర్లు మేర పనులు పూర్తి చేశారు. వచ్చే ఫిబ్రవరి నాటికీ మిగిలిన పనులు పూర్తి చేసేందుకు లక్ష్యం గా తీసుకొన్నారు. ఇప్పటికే దీనితో పాటు ప్రధాన డ్యామ్ (ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యాం) నిర్మాణం పనులు ఇప్పటికే సమాంతరంగా కొనసాగుతున్నాయి. మరో వైపు డ్యాం నిర్మాణం ఆటంకాలు లేకుండా ముందస్తు గా బట్రస్ డ్యాం పనులు శరవేగంగా సాగుతున్నాయి.

### దళిత నేతలతో కలిసి నత్తరామేశ్వరంలో నమూనాలు పరిశీలన

మొదటిపేజి తరువాయి

యొక్క నామునాను పార్టీలకు అతీతంగా దళిత నాయకులను, అంబేద్కర్ అభిమానులు నత్త రామేశ్వరం వెళ్లి నమూనాను పరిశీలించారు. ఆర్డీవో దాసి రాజు ,దళిత నాయకులు డాక్టర్. అడదెల రాజ్ బాబు,కాకిలేటి ఆనంద్ కుమార్,సోడ దాసి శ్రీధర్, మాంద్రు హేమలత, నల్లి రాజేష్,రెగుల గద్ద క్రిష్ట మూర్తి,తాడి నాగ భూషం,నల్లి ప్రసాద్, గాదిరవి,కొల్లి శామ్యూల్, నక్కా ఆనంద్ బాబు,బొబ్బర రత్నసాగర్ గూటం జయబాబు, మురలా స్వామి,బంగారమేష్, కత్తులశ్రీను,కుసుమకిరణ్ పరిశీలించారు.

### హెచ్ఐవి బాధితుల పట్ల మానవత్వంతో మెలగాలి

మొదటిపేజి తరువాయి

గత 20 సంవత్సరాలుగా హెచ్ఐవి బాధితులు ఆదుకునే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేడు హెచ్ఐవి బాధితులు అధైర్యపడవలసిన అవసరం లేదని ప్రణాళికా బద్ధమైన వ్యాయామంతో మంచి పౌష్టికాహారం,మంచి మందులు తీసుకునేలా జీవనం సాగిస్తే ఆరోగ్యవంతంగా మెలుగుతారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు రుగ్మతలు, విపత్తుల వంటి సమయాల్లో ముందు చూపుగా తీసుకునే చర్యలు మంచి ఫలితాలు ఇస్తాయి అన్నారు. హెచ్ఐవి బాధితులకు భవిష్యత్తులో ఎటువంటి సాయం అడిగినా చేస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చినబాబు, కర్నేన గౌరి నాయుడు,రోజారమణి,పాముల రజిని కుమార్,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,మామిడి శెట్టి పెద్దిరాజు,పీతల శ్రీనివాస్,పొట్నూరి శ్రీనివాస్,తులా రామలింగే శ్వరరావు, అంగర చిన్న, పాలవలస తులసీరావ్,బిట్రా లక్ష్మీనారా యణ, మేడిశెట్టి కేశవ, ముప్పిరి సత్యనారాయణ, కొట్టం గణేష్, ఆరిమిల్లి చిన్ని, యాపిల్ ప్రెసిడెంట్ శివకృష్ణ,ఏఆర్టీ కౌన్సిలర్ ప్రభాకర్, ఐసిటిసి కౌన్సిలర్ వీసోమేశ్వరరావు, ఓఆర్డబ్ల్యులు శేష రాజ్యం, ప్రసాద్ రాజు, నాయుడు, శశికళ పాల్గొన్నారు.

### సీఎం రమేష్‌ను పలువురు ఎంపిలతో కలిసి పరామర్శించిన ఎంపీ పుట్టా మహేష్

మొదటిపేజి తరువాయి

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్,గత లోక్ సభలో ఎంపీగా ఉండి ప్రస్తుతం ఢిల్లీ బీజేపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పర్వేష్ వర్మ, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఇతర లోక్ సభ ఎంపీలు, పులివెందుల టీడీపీ ఇంచార్జి బీటెక్ రవి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి ఉన్నారు.

# సామాజిక న్యాయం కోసమే ఈశ్వరాచారి బలిదానం



– ఇష్టటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవాలి : బిసినేత ఎల్ వెంకటేశ్వర్లు

**ఏలూరు,మేజర్ న్యూస్** : బిసిలకుసామాజికన్యాయం చెయ్యడంలో విఫలమైన కారణంగానే తెలంగాణాలో ఈశ్వరాచారి ప్రాణత్యాగానికి పాల్పడ్డాడని ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళుతెరవాలని బిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తెలంగాణాలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో అన్యాయం జరుగుతుందని మనస్థాపానికి గురై ఆత్మాహుతికి పాల్పడిన సాయి ఈశ్వరాచారిసంఘటనపై శనివారం స్థానిక ఆర్ ఆర్ పేటలోని సంఘ కార్యాలయంలో బిసి జెఎసి నాయకులు సమావేశమై ఈశ్వరాచారికి నివాళు దర్పించారు. ఈసందర్భంగా బిసినేత ఎల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో బిసియువతలో చైతన్యం ఉధృత అవుతోందన్నారు. ఈపరిణామంలో భాగంగానే ఈశ్వరాచారి ఆత్మ బలిదానమని పేర్కొన్నారు. ఇప్పటికైనా బిసిల జనాభాను గణించి దామాషా ప్రకారం ఎబిసిడి లుగా వర్గీకరించి అన్నిసామాజిక వర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టక పోతే బిసిలలో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి ప్రభుత్వాలే కూలిపోయే ప్రమదం లేకపోలేదు న్నారు. పశ్చిమగోదావరి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి ఎం. శివకేశవరావు శివశ్రీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేఏశిన శ్రీకాంతాచారి బాటలోనే బిసి ఉద్యమానికి ఈశ్వరాచారి తమ ప్రాణాలను అర్పించారన్నారు. బిసిలకు తగిన న్యాయం చేయడంద్వారా తెలంగాణా ప్రభుత్వం ఈశ్వరాచారి ఆత్మకు శాంతి చేకూర్చాలని. ఆకుటంబానికి పరిహారంతోపాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ బిసి జెఎసి నాయకులు ఉక్కు సూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈశ్వరాచారి ఆత్మబలిదానం బిసి ఉద్యమాన్ని కుంగదీయదని మరింత బలోపేతం అవుతుందన్నారు. విశ్వబ్రాహ్మణ జెఎసి కార్యదర్శి త్రినాథ్ ,బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు లక్కోజు గోపి,కార్పెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తలశివకుమార్ ,తదితరులు ప్రసంగించారు.

# పోలవరం జిల్లా పై పునరాలోచించాలి




– సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** నూతనంగా ఏర్పడే పోలవరం జిల్లా పై ప్రభుత్వం పునరాలసించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ పేర్కొన్నారు. సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా ఆదివారం జీలుగుమిల్లిలో పోలవరం నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం మండల కార్యదర్శి కొమరం ధారయ్య అధ్యక్షతన నిర్వహించారు. అక్కినేని వనజ మాట్లాడుతూ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా ప్రతి గ్రామంలో సిపిఐ జెండాను ఆవిష్కరించాలని ఆమె పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే పోలవరం జిల్లా భౌగోళికంగా అనేక ఇబ్బందులు నెలకొనే పరిస్థితి ఉందని పోలవరం జిల్లాపై పునరాలోచించాలి అని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆరోపించారు. ఒక ప్రాజెక్టులో రెండు రకాల సిద్ధాంతాలతో ప్రభుత్వం నడుస్తుందని ఆరోపించారు. ఒక ప్రాంతానికి కట్ ఆఫ్ డేట్ 2022 మరో ప్రాంతానికి 2017 కటాఫ్ డేటుతో 18 సంవత్సరాలు నిండిన వారికి ప్యాకేజీ అందిస్తామని పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి క ృష్ణ చైతన్య మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు ఎండీ మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడిక రాము,నాయకులు బి.యన్ సాగర్,కొప్పుల నాగరాజు, ఉకే చంద్రం, టి ఆంజనేయులు, లక్కు లక్ష్మణ రావు, జేవీ నరసింహారావు, తాడిగడప జయరాజు, సోడెం రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం మండల కార్యదర్శిగా సాయికిరణ్





**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలోని షెడ్యూల్డ్ గ్రామాలు, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, గోపాలపురం మండలాల్లోని 28 నాన్ షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను చేర్చాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ.రవి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు స్థానిక సుందరయ్య భవనం ప్రజా సంఘాలు కార్యాలయంలో మేడిపల్లి బాబు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో రవి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గం లేకపోవడం దారుణమన్నారు. బొంబాయిచట్నీలో బొంబాయి ఉండదు. మైసూర్ బోండాలో మైసూర్ ఉండదు. పోలవరం జిల్లాలో పోలవరం ఉండదు. అది చంద్రబాబు లెక్క అని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు కలుపుతూ జిల్లా చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి, పోలవరం లేకుండా జిల్లా ప్రకటన సరైంది కాదన్నారు. నూతన జిల్లా ప్రకటన సందర్భంగా ప్రజాభిప్రాయం లేకుండా ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రజాభిప్రాయం మేరకు పోలవరం నియోజకవర్గని పోలవరం జిల్లాలో కలపాలని లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అనంతరం సీపీఎం పార్టీ కుక్కునూరు మండల కార్యదర్శిగా యర్నం సాయికిరణ్ ని మండల కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అని తెలిపారు.

ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మోడియం నాగమణి,జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, సీపీఎం నాయకులు యర్నం సాయికిరణ్, భూయ్యాన శ్రీను,పట్ల లక్ష్మయ్య, పూలదాసు రమేష్,శ్యామల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న కార్యకర్తకు బాసటగా నిలిచిన వైసిపి నేత రఘురాం



**పెంటపాడు,మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం చింతపల్లి గ్రామ వైఎస్ఆర్ కాలనిలో ఎంబీఏ చదువుతున్న బొత్స శ్రీరామ్ హార్ట్ ప్రాబ్లంతో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం వారి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందచేసి వారికీ ధైర్యం చెప్పారు. చిన్న వయసులోనే అనారోగ్యం పాలు కావడం, కుటుంబం బాధలో ఉండడం చాలా బాధాకరమని శ్రీరామ్ కుటుంబానికి తాను,తన పార్టీ అండగా ఉంటుందని వడ్డీ రఘురాం ధైర్యం చెప్పారు. వీరి వెంట రావిపాడు మాజీ సర్పంచ్ వింజమూరి శ్రీనివాస్,రామచంద్రాపురం కుమారస్వామి, లింగమూర్తి, కునుకు పుల్లయ్య, చింతపల్లి దాట్ల రామలింగరాజు,కూసంపూడి శ్రీనివాసరాజు ముదునూరి జైరాం, వెంకట్రావు, కడగళ్ల త్రిమూర్తులు,కొప్పు వెలమ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీను,ఎంపీటీసీలు మార్లపూడి సుబ్బారావు, దారపు రెడ్డి శ్రీనివాస్‌లు,మాకరాజు సతీష్ గంగరాజు,చింటూ, సిద్దు, దుర్గయ్య,బాబి, వెంకటేష్, కొండుబోయిన కృపావరం,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన చట్ట ముసాయిదా ఉపసంహరించుకోవాలి



**పోలవరం,మేజర్ న్యూస్ :** రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బతీసే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విత్తన చట్ట ముసాయిదాను ఉపసంహరించుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన విత్తన చట్ట ముసాయిదాను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) ఏజెన్సీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోలవరం మండలం జిల్లెల్లగూడెం పంచాయతీలోని పేడ్రాల గ్రామంలో ఉన్న రామాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ ఢిల్లీలో పెద్ద ఎత్తున రైతాంగం ఉద్యమించినప్పుడు రైతాంగానికి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని, రైతాంగం ప్రధాన డిమాండ్ అయిన కనీసం మద్దతు ధరల చట్టాన్ని తీసుకురాలేదని విమర్శించారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం థర్మల్ పవర్ ప్లాంట్, హైడ్రో పవర్ ప్లాంట్ల పేరుతో వేలాది ఎకరాల ఆదివాసుల భూములను గుంజుకునే, ఆదివాసు లను నిరాశ్రయులు చేసే విధానాలను రూపొందిస్తున్నారని వీటికి వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజానీకం సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు పట్టేం పరమేశ్వరరావు, పోలోజు వెంకటస్వామి నాయకత్వం వహించారు.

**CHANGE OF NAME**

**I VENKATAMURALI KALNEDI** (Old Name) S/o.Venkatapathi Naidu, Resident of **Sriramavaram Village**, T.Narsapuram Mandal, Eluru District, AP-534467.I have Changed my Name as **KALNEEDI VENKATA MURALI** (New Name) S/o. **Venkatapathi Naidu**, Hereafter my Name is Known as **KALNEEDI VENKATA MURALI** (New Name)

# రూ.3 కోట్లతో భీమవరం,ఆచంటలో డయాలసిస్ సెంటర్లు





- నిర్మాణ పనులు ప్రారంభించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ
- 6 నెలలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశం
- త్వరలో రూ.4 కోట్లతో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వ్యాన్

**భీమవరం,మేజర్‌న్యూస్:** ప్రజలకు అత్యవసర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చొరవతో భీమవరం, ఆచంటలలో అత్యాధునిక ప్రభుత్వ దయాలసిస్ విభాగాల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు.రెండుచోట్ల కేంద్రమంత్రి శ్రీనివాస వర్మస్వయంగా నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమవరంలో ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ జిల్లాలో భీమవరం విద్య, వైద్య రంగాల్లో ముందున్నప్పటికీ ప్రభుత్వ రంగంలో దయాలసిస్ సెంటర్ లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.ఈ సెంటర్ ఆరు నెలల్లో అందుబాటులోకి రానుందని, అత్యాధునిక దయాలసిస్ యంత్రాలతో కూడిన 10 బెడ్‌లను దయాలసిస్ రోగులకు ఉచిత చికిత్స కోసం అందుబాటులోకి వస్తాయని ప్రకటించారు. అవసరాన్ని బట్టి అదనపు బెడ్‌లను కూడా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని దయాలసిస్‌సేవలుమరింత అందుబాటులోకి తీసుకువచ్చేం దుకు తాడేపల్లిగూడెం దయాలసిస్ సెంటర్‌లో అదనపు బెడ్ల కోసం రూ.2 కోట్లు, ఆచంట దయాలసిస్ సెంటర్ కోసం రూ.1కోటి,అత్తిలిలో దయాలసిస్ మిషన్లకు రూ.75లక్షలు సిఎస్ఆర్ నిధులను సమకూర్చినట్లు శ్రీనివాస వర్మ తెలిపారు.త్వరలో రూ.4 కోట్ల రూపాయల వ్యయంతో మొబైల్ క్యాన్సర్ టెస్టింగ్ వ్యాన్ అందుబాటులోకితీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే,పి.ఎ.సి. చైర్మన్ పులపర్తి రామా ంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ భీమవరంలో ప్రభుత్వ దయాలసిస్ సెంటర్ లేకపోవడంతో దయాలసిస్ పేషెంట్లు చికిత్స కోసం తాడేపల్లిగూడెం, తణుకు, ఏలూరు వెళ్లవలసి వస్తుందని, ప్రయాణంలో వారు పడుతున్న బాధ వర్ణనాతీతమని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి తాను కూడా పవన్ కళ్యాణ్ పేరు మీద సెంటర్ నిర్మిద్దామని భావిస్తున్న తరుణంలో, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ రెండు కోట్లసి.ఎస్.ఆర్ నిధులతో అత్యాధునిక దయాలసిస్‌సెంటర్‌ఏర్పాటుచేయడం అభినందనీయమ న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ పి.సూర్యనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణ్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, బి.జె.పి.జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, బి.జె.పి. జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, జనసేన పార్టీ నాయకులు చంద్రశేఖర్, బండి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆచంటలోని సిహెచ్సి ప్రైమరీ సెంటర్ వద్ద కోటి రూపాయలతో దయాలసిస్ విభాగం నిర్మాణ పనులను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.

ఒక కోటి రూపాయల సిఎస్ఆర్ నిధులతో దయాలసిస్ విభాగం నిర్మాణంతోపాటు మూడు అత్యాధునిక దయాలసిస్ యంత్రాలతో కూడిన బెడ్లు దయాలసిస్ పేషెంట్లకు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామాలయ స్వామి వారి దేవస్థానంలో పంచామృత అభిషేకాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని రామచంద్రపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామాలయ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం స్వామివారి జన్మనక్షత్రమైన పునర్వసు నక్షత్రం సందర్భంగా గర్భగుడి లోని కృష్ణ శిల మూలవిరాట్టులకు పంచామృత అభిషేకములు నీరాజనం మంత్రపుష్పములు 108 వెండి పుష్పాలతో అష్టోత్తరము నిర్వహించటం జరిగిందిఈ పూజా కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు అనిపెద్ది సూర్యనారాయణ బాబు చే నిర్వహించారు. అభిషేక కార్యక్రమములో కమిటి అధ్యక్షులు మోతుకూరి నారాయణరావు,సరోజినీ దంపతులు పువ్వాడ సీతామహాలక్ష్మీ,విజయరవీంద్రబాబు,కమిటి సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని వచ్చిన భక్తులకు గ్రామస్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమము ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్రమయిన పునర్వసు నక్షత్రం నాడు నిర్వహిస్తారని కమిటీ సభ్యులు చెప్పారు.

## అఖండ అన్న సమారాధనతో ముగిసిన షష్ఠి మహోత్సవాలు





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** మండలంలోని సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి షష్ఠి కళ్యాణ మహోత్సవాలు అఖండ అన్న సమారాధనతో ముగిసాయి. ఈ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను ఆలయ సహాయ కమిషనర్ రుద్రరాజు గంగా శ్రీదేవి , ఉత్సవ కమిటీ సభ్యులు బొంగు రవికుమార్ ,ఆలయ అర్చకులు వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.శ్రీ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహా అన్న సమారాధనను ప్రారంభించి భక్తులకు వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు , రాష్ట్ర రైతు నాయకులు చలసాని జగన్ మోహన్ రావు , నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు, కొత్తూరు విఠల్ , కోడూరు శేషుబాబు, ఏఎన్ బాబు ,వడ్లాని ఆంజనేయులు ,పరసా ఏడుకొండలు,ఉత్సవ కమిటీ సభ్యులు ఉప్పలపాటి విమల, వడ్డమాని నాగలలిత,నీలం శివరమేష్ ,పరసా కృష్ణ ,బురుబోయిన సోవమ్మ, కొట్టి సుబ్బలక్ష్మి , దగాని నాగలక్ష్మి ,బెజవాడ నాగవెంకటరాధాకృష్ణ ,భట్టిప్రోలు నాగశిరీష , శొంఠి నాగకొండ, ఎన్డీఏ నాయకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలికి మానవత చేయూత



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు, రిటైర్డ్ ఆర్మీ సూర్యారావు భార్య సత్యవతి క్యాన్సర్‌తో బాధపడుతున్న కారణంగా మానవత మూర్తులు వెళ్లి వారిని పరామర్శించారు. నైతిక సహకారంగా వారికి మానవత సంస్థ తరపున 3వేల రూపాయలు, మానవత గౌరవ కుటుంబ సభ్యులు,శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ రాజాన పండు 3వేల రూపాయలు, అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ 500 రూపాయలు,రొంగలి నాగేశ్వరావు 1000 రూపాయలు, చిటికెన రాంబాబు 500 రూపాయలు కలిపి మొత్తం 8వేల రూపాయలు సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో మానవత సెంట్రల్ కమిటీ కన్వీనర్ త్రిపుర రమేష్ ,కార్యవర్గ సభ్యులు బేతా రమేష్, ఆత్మీయ సహకార కమిటీ సభ్యులు వెంకన్నబాబు, మానవత సభ్యులు రొంగలి నాగేశ్వరావు, చిటికెన రాంబాబు, పుష్ప, మానవత సభ్యులు,మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన మాజీ సైనిక సంక్షేమ సంఘం సభ్యులు ఏవిధమైన సహాయం కావాలన్న చేస్తామని చెప్పారు.

## కార్మికుల హక్కుల కోసం రాజ్యాంగంలో చట్టం : ఎలక్ట్రికల్ ఈఈ మధు



**నరసాపురం, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగంలో కార్మికుల హక్కుల కోసం, పని గంటల విధానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రవేశపెట్టారని ఇప్పటికీ అదే చట్టం కొనసాగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు కుమార్ అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం ఏపీ ఎస్ఈబి బీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులు, మహిళలు, అణగారిన వర్గాల కోసం అనేక చట్టాలను ఆయన రూపొందించారని మధు కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఏడీఈ రాజీవ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భయ్యా నరేంద్ర శ్రీనివాస్, సెక్రెటరీ కప్పల సురేష్, ట్రేడ్ యూనియన్ నాయకులు అసోసియేషన్ నాయకులు కమిటీ మెంబర్స్,జూనియర్ లైన్మెన్‌లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడు జక్కంపూడి కుమార్‌కు పితృవియోగం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నాయకులు జక్కంపూడి కుమార్ తండ్రి జక్కంపూడి నరసింహారావు (78) గుండెపోటుతో కాకినాడ ఆసుపత్రిలో మృతి చెందారు. వారి కుటుంబానికి మంత్రి నిమ్మల రామా నాయుడు,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జి, బీజేపీ నాయకులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ,ఎడ్ల మురళీకృష్ణ, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

# అంబేద్కర్ అసోసియేషన్ ఫర్ బెటర్ సొసైటీ చే ట్యూషన్ సెంటర్



**పోడూరు,మేజర్ న్యూస్:** వ్యవస్థాపక కాకినాడ జిల్లా సివిల్ జడ్జ్ అంబేద్కర్ అసోసియేషన్ ఫర్ బెటర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు బీర శ్రీను ఆచంట నియోజకవర్గం లోని కొన్ని హైస్కూళ్లను, వివిధ గ్రామాల ప్రాథమిక ఉన్నత పాఠశాల చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులుకు అంబేద్కర్ అసోసియేషన్ ఫర్ బెటర్ సొసైటీ వ్యవస్థాపక ఆలోచన విధానాలతో అంబేద్కర్ స్ఫూర్తి తోటి ఆయన పడిన కష్టం పేద విద్యార్థులు పడకూడదనే సదుద్దేశంతో ట్యూషన్ చెప్పించడం జరుగుతోందని ఆ సొసైటీ వ్యవస్థాపకులు బీర శ్రీను తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కవిటం పాటిమీద ఆదివారం పేదవిద్యార్థులకు ట్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ద్వారా దాదాపుగా నియోజకవర్గంలోని 150 మంది గవర్నమెంట్ ఎంప్లాయిస్ సభ్యులుగా చేరి అంబేద్కర్ అసోసియేషన్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా ట్యూషన్న చెప్పించడం,అవసరమైన స్టడీ మెటీరియల్ ఇప్పించడము జరుగుతుందన్నారు. దానిలో భాగంగా పోడూరు మండలం కావటం పాటిమీద ఈరోజు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే 45 మంది విద్యార్థిని విద్యార్థులకు ఒక ట్యూషన్ మాస్టర్ను ఏర్పాటు చేసి సోషల్ సెంటర్ను లాంఛనంగా ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రవ ్మానికి అధ్యక్షులు కొల్లు శ్రీను, ఎడ్ల వీరాస్వామి, మైలే వెంకటేశ్వరరావు, పోతుమూడి రామచంద్రరావు,బుడితి భీమారావు,తరపట్ల మోహనరావు, చిట్టిబాబు, ట్యూషన్ మాస్టార్ సదమల్ల శ్రీను, ఎల్లమెల్లి శ్రీను,విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొని హార్శించారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి జగజ్జీవన్ రాజీనామా



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** గత 14సంవత్సరాలు గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ, పార్టీని బలపరచడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం, గ్రామ మండల జిల్లా స్థాయిల్లో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేసానని, ఇప్పుడు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా నని తెన్నేటి జగ్జీవన్ అన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో దీర్ఘకాల వ్యవధిలో నాకు పార్టీ అప్పగించిన పలు కీలక పదవులను గౌరవంగా నిర్వహించే అవకాశం లభించిందని, రెండు పర్యాయాలు జిల్లా కార్యదర్శిగా ఒకసారి జిల్లా ఉపాధ్యక్షుడిగా, రెండు పర్యాయాలు నియోజకవర్గ సేవదళ్ కన్వీనర్గా,పోలవరం అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ఇంచార్జిగా, స్థానిక 13వ వార్డు ఇంచార్జిగా,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా, నియోజకవర్గ గ్రీవెన్ సెల్ అధ్యక్షుడుగా బాధ్యతలను నిర్వహించడంలో చురుకుగా పాల్గొన్నానని అన్నారు. అయితే ఇటీవల రాష్ట్ర పార్టీలోను క్షేత్ర స్థాయిలోని పార్టీలో ఏర్పడిన ప్రతికూల పరిస్థితులు ముఖ్యంగా అంతర్గత కుమ్ములాటలు,ఆధిపత్య పోరు,స్థానిక కార్యకర్తలను విస్మరించడం,పార్టీ సిద్ధాంతాలకు విఘాతం కల్గించుట,కష్టపడే కార్యకర్తలకు న్యాయం జరగకపోవడం,ఇలాంటి అంశాల వల్ల నాకు తీవ్రమైన నిరాశ. విసుగు కలిగింది. ఈ నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి, అన్ని బాధ్యతలకు రాజీనామా చేస్తున్నానన్నారు.

# శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమద్ హెూమం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు 'హనుమద్ హెూమం' ఆలయ అర్చకులు,వేద పండితులు ఆద్వర్యంలో జరిగింది. శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఈ హనుమద్ హెూమం ప్రతీ ఆదివారం భక్తులకు ఆర్జిత సేవగా దేవస్థానం వారు నిర్ణయించారు. ఈ హనుమద్ హెూమ కార్యక్రమంలో ప్రత్యక్షంగా కానీ పరోక్షముగా కానీ పాల్గొనేవారికి మానసిక, శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ప్రశాంతత కలుగునని, విద్యార్దులకు లకు విద్యా ప్రాప్తి కలుగునని, కుటుంభ శక్యత, అన్యోన్య దాంపత్యం కలిగి సంతానం కలిగి సర్వత్ర విజయ చేకూరునని విశ్వాసం. కనుక భక్తులు దేవస్థానం నందు ప్రతీ ఆదివారం జరుగును. ఈ హనుమద్ హెూమం నందు పాల్గొనవలసినదిగా ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

# దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం అభినందనీయం





**– శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి)**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం అభినందనీయం అని ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా సదస్సులో వక్తలు కొనియాడారు.ఆదివారం ఉదయం ఏలూరులో కాశి విశ్వేశ్వర కళ్యాణ మండపంలో రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు జరిగింది.ఈ సదస్సులో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బడేటి రాధా కృష్ణయ్య (చంటి),రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనెగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ నందు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతోపాటు 7 వరాలను అమలు చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం క ృషి చేస్తున్నదని అన్నారు. స్థానిక సంస్థలలో కో ఆప్షన్ సభ్యులుగా విభిన్న ప్రతిభావంతులను ఎన్నిక చేయాలని నిర్ణయించడం తెలుగుదేశం ప్రభుత్వం గొప్పతనమని అన్నారు. సమాజంలో నిజమైన ప్రతిభావంతులంటే విభిన్న ప్రతిభావంతులే అని అన్నారు. ఇటీవల అంద మహిళల క్రికెట్ వరల్డ్ కప్ ను ఇండియాకు సాధించడమే దానికి నిదర్శనమని గుర్తు చేశారు.తెలుగు దేశ ప్రభుత్వం దివ్యాంగులకు ఇస్తున్న పింఛన్ కోసం అవయవాలు అన్ని బాగున్నా వారు కూడా కొంతమంది దివ్యాంగులుగా చెప్పుకోవడానికి సిద్ధపడుతున్నారని,దివ్యంగులకు ఆ గుర్తింపును తీసుకొచ్చింది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు.ఏలూరులో ఏ సమస్య వచ్చినా దివ్యాంగులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య భరోసా ఇచ్చారు. ఎపిడిఎఎస్సిఎసి చైర్మన్ జి.నారాయణ స్వామి, దివ్యాంగులు, వయోవ ృద్ధుల సంక్షేమ శాఖ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, విజువల్లి ఎంప్లాయిస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ జి.రవీంద్రబాబు ప్రసంగించారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కుందేటి జయరాజు, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి పి.కిషోర్ మాట్లాడుతూ దివ్యాంగులు తమ హక్కుల కోసం పోరాడాలని వారి పోరాటాలకు ఏఐటియుసి సంపూర్ణ మద్దతుని ఇస్తుంది అన్నారు.ఈ సదస్సులో తెలుగుదేశం పార్టీ నాయకులు చోడే వెంకటరత్నం నాయుడు, విభిన్న ప్రతిభావంతులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రెసిడెంట్ చల్లా పార్ధసారథి, విభిన్న ప్రతిభావంతుల యూత్ అధ్యక్షులు పర్వతనేని గోపి,ఏపీ డి ఎస్ ఎస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త వీర్రాజు, మహా సంఘటన అధ్యక్షులు సత్యనారాయణ, విజువల్లి చాలెంజుడు ఎంప్లాయిస్ అసోసియేషన్ కే మదన్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి గెద్దల భూలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్ డాంగే, వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమగోదావరి జిల్లా నాయకులు కలింగ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సదస్సులో ముఖ్య అతిధులను పుష్పగుచ్చములు ఇచ్చి చాలువాతో సత్కరించడం జరిగి

# 160 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో 100 కుటుంబాలకు ,జంగారెడ్డిగూడెం ఉప్పల మెట్ట మీద 60 కుటుంబాలకు లూథరన్ మినిస్ట్రీస్ అధినేత జాన్సన్ పాస్టర్ ,నిత్యావసరాలు పంపిణీ చేశారు. బిషప్ ఆర్థిక సహాయంతో 15 కేజీల బియ్యం,కేజీ కందిపప్పు, కేజీ మంచి నూనె కలిపి జడ్పిటిసి పోల్నాటి బాబ్జి తుఫాను నిరాశ్రయులకు పంపిణీ చేశారు.

# ముగిసిన ఆక్యుపంచర్ వైద్య శిబిరం



**నరసాపురం, మేజర్ న్యూస్:** వశిష్టరాయల్ క్లబ్ సేవలు ప్రశంసనీయమని కొప్పరు శ్రీ సీతారామాలయ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోలిశెట్టి గణేశ్వరరావు అన్నారు. స్థానిక మహిళా సంఘ భవనంలో గత రెండు రోజులుగా రాయల్ క్లబ్ వశిష్ట, అధ్యక్షులు జక్కం బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్యుపంచ వైద్య శిబిరం ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గణేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాయల్ క్లబ్ వశిష్ట ఆధ్వర్యంలో చిట్టవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం, సామాజిక సేవలో భాగస్వాములు గా ఉన్న పాత్రికేయులను సన్మానించడం,ఉచిత ఆక్యుపంచర్ వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆక్యుపంచర్ వైద్యురాలు అరుంధతిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఇంటి ప్రభాకర్, పి వీర రాఘవులు తదితరులు ఉన్నారు.

# జిల్లా కేంద్రంగా నరసాపురాన్ని ప్రకటించాలి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ రాజేంద్ర లయన్స్ క్లబ్బులో ఆదివారం వివిధ సంఘాల నాయకులతో సమావేసం నిర్వహించారు. ఈ సమావేశానికి డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొనగా రైతు సంఘం నాయకులు కూనపురెడ్డి వీర వెంకట విజయ రంగారావు, మాజీ కౌన్సిలర్ చెన్న రమేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చినిమిల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అన్ని హంగులతో ఉన్న నరసాపురం ను కాదని స్వార్ధ రాజకీయ పూరితంగా భీమవరంను ప్రకటించారన్నారు. ఈ మధ్యకాలంలో మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు,స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ఇదే విషయాన్ని అమరావతిలోని రాష్ట్ర కమిటీకి వినతి పత్రం అంద చేసారు. జిల్లాల మార్పు పై కూటమి ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సోమవారం ఉదయం 9 గంటలకు తెలగా కళ్యాణమండపం నుండి వివిధ వ్యాపార సంస్థ సంఘాలు, అసోసియేషన్లు భీమవరం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందచేయడానికి బయలుదేరి వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలువకొలను తాతాజీ, చౌక డిపో అసోసియేషన్ అధ్యక్షుడు అధికారి ఏసు, న్యాయవాది సోడదాసి శ్రీధర్, బీసీ సంఘం నాయకులు వనమాల శ్రీనివాసరావు,అందే రంగారావు, దళిత నాయకులు దొండపాటి స్వాములు, వై ఎన్ కళాశాల కార్యదర్శి అందే రామ్ సతీష్, కోటిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 15న భవన నిర్మాణ కార్మికులపై కలెక్టరేట్ వద్ద ధర్నా




**ఏలూరు,మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఏ.పి ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం( ఐ.ఎఫ్. టి.యు) ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నగర కమిటీ సమావేశం తీర్మానించింది.స్థానిక పవర్ పేట ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యాలయంలో సంఘం ఏలూరు నగర కమిటీ సమావేశం అధ్యక్షులు కాకర్ల శ్రీను అధ్యక్షతన నేడు జరిగింది. సమావేశం వివరాలను నగర ప్రధాన కార్యదర్శి నౌడు నెహ్రూ బాబు పత్రికలకు తెలిపారు. ఈ సమావేశంలో ఐ.ఎఫ్ టి.యు నగర అధ్యక్షులు బి.సోమయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు తాము అధికారులకు వస్తే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు.సంక్షేమ బోర్డు పునరుద్ధరణ, సంక్షేమ పథకాల అమలు కోసం ఈ నెల 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల వద్ద భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ నగర అధ్యక్షులు కాకర్ల శ్రీను,ఐ.ఎఫ్ టి.యు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు ఏలూరు నగరంలోని ఐ.ఎఫ్ టి యు అనుబంధ సంఘాలు సంపూర్? మద్దతు తెలియజేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.సత్యనారాయణ,దేవరపల్లి రత్నబాబు,కె.రమణ,వర్మ, చంద్ర శేఖరు, వెంకన్న బాబు, బక్షు, గంగరాజు,సూర్యనారాయణ, శేషు,ఆదినారాయణ,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. 15వ తేదీన జిల్లా కలెక్టరేట్ ధర్నాకు ఏలూరు నగరం, పరిసర ప్రాంతాల్లోని భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

## 13న భూ సమస్యలపై జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



**ఏలూరు,మేజర్న్యూస్ :** ఈ నెల 13న భూ సమస్యలపై ఏలూరులో జరుగుతున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెయంయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 9/77 అసైన్డ్ చట్టాన్ని సవరణ చేస్తూ చేసిన నిరయాన్ని రద్దు చేసుకోవాలని,రాష్ట్రంలోనెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేస్తూ భూమిలేని పేదలకు ఒక్కొక్క కుటుంబానికి హెక్టర్ భూమి ఇవ్వాలని కోరుతూ ఈ నెల 13న ఏలూరులో బికెయం యు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి భూసదస్సు జరుగుతుంద న్నారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, ప్రధాన వక్తగా దారి దీపం పత్రికా సంపాదకులు డివివిఎస్ వర్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు జల్లి విల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు,ఆవుల శేఖర్,రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, బి కే యం యు జాతీయ కార్యవర్గ సభ్యులు బి కేశవరెడ్డి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,పలువురు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని బండి వెంకటేశ్వరరావు తెలిపారు.

## ఫుడ్ స్టాల్స్ తనిఖీ చేసిన జిల్లా ఆహార భద్రత అధికారి



**భీమవరం,మేజర్ న్యూస్ :** జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు వీరమ్మ పార్క్ కు ముందు ఉన్న ఫుడ్ స్టాల్స్ ను జిల్లా ఆహార భద్రత అధికారి సుందర రామ రెడ్డి తనిఖీ చేసి వచ్చిన పర్యాటకులకు మంచి ఆహారం అందించాలని సూచనలు ఇచ్చారు. తప్పని సరిగా తలకు,చేతులుకు గ్లవ్స్ వాడమని, కాలం చెల్లిన ఆహార పదార్థాలు వినియోగించవద్దు అని తెలియచేశారు.

# పూళ్లలో హత్య నేపథ్యంలో నిందితుడి ఇంటికి నిప్పు -19మంది అరెస్ట్





**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు మండలం పూళ్ల గ్రామంలో ఇటీవల జరిగిన హత్య కారణంగా ఆ గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. శుక్రవారం అర్ధరాత్రి గ్రామంలో చోటుచేసుకున్న ఘర్షణల్లో 19 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఈ నెల 2వ తేది మంగళవారం గ్రామానికి చెందిన పాతల నాగరాజును ఒక మహిళ వ్యవహారంలో నలుగురు నిందితులు ఇస్సాకు, నాగతేజ,బాబీ,రాజేశ్ కత్తులతో దాడి చేసి హత్య చేసిన నేపథ్యంలో నలుగురు నిందితులను భీమడోలు సీఐ యూజే విల్సన్ నేతృత్వంలో పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

శుక్రవారం రాత్రి గ్రామంలోని పడమటి మాలపల్లికి చెందిన కొందరు హత్య కేసు నిందితుల ఇళ్లు, గృహోపకరణాలకు నిప్పు పెట్టి హల్ చల్ చేశారు.ఓ కారు పూర్తిగా కాలిపోగా వారి ఇళ్లలోని వస్తువులు ధ్వంసమయ్యాయి. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని అల్లరి మూకను చెదరగొట్టారు.

శాంతి భద్రతలు అదుపు తప్పకుండా గ్రామంలో పోలీసు పికెట్ నిర్వహిస్తున్నారు.ఈ ఘటనకు కారకులుగా 19 మందిని అదుపులోకి తీసుకొని శనివారం రాత్రి న్యాయస్థానంలో హాజరుపర్చినట్లు సీఐ యూజే విల్సన్, ఎస్సై మదీనాబాషా మీడియాకు తెలిపారు.

# 9న ఏలూరులో ప్రజా సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజా అవసరాలు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళేందుకు, పార్టీల కతీతంగా వివిధ పార్టీలలో పనిచేసే నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో 3వ జాతీయస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం ఈ నెల 9వ తేదీన ఏలూరులో జరుగుతుందని దళిత జేఏసీ జాతీయ చైర్మన్ పెరికె వరప్రసాద్,అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ పోలిమేర హరికృష్ణ చెప్పారు. స్థానిక గన్ బజార్ సంఘ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం హరిక ృష్ణ అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ గతంలో రెండుసార్లు జాతీయస్థాయి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించామని,ఈ నెల 9న జరిగే 3వ జాతీయ రౌండ్ టేబుల్ సమావేశంలో 12 అంశాలుపై చర్చించి,చర్చ అనంతరం ఆయా తెలుగు ప్రభుత్వాల దృష్టికి 2 ప్రతినిధి బృ ందాలుగా ఏర్పడి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు,కాగా తెలంగాణ రాష్ట్ర నాయకులను స్వయంగా కలిసి ఆహ్వానించామని,శనివారం హైదరాబాదులో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి కొన్ని అంశాలపై వినతి పత్రం ఇచ్చినట్లు వరప్రసాద్,హరికృష్ణ తెలిపారు.ఆయన్ని కలిసిన వారిలో తెలంగాణ, ఏపీకి చెందిన నాయకులున్నారు

# అగ్నివీర్ కు అర్హత సాధించిన ఇద్దరు టీబిఆర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు





**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం అలంపురం గ్రామం లోని టిబిఆర్ జూనియర్ కళాశాల నందు విద్యనభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు ఆర్మీలోని అగ్నివీర్ కు అర్హత సాధించారని కళాశాల చైర్మన్ టి భోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. తమ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న వంశీ, నాగేంద్రలు అత్యంత ప్రతిభ కనబరిచి ఆర్మీ విభాగంలోకి అడుగుపెడుతున్నారని ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలియజేశారు. రానున్న కాలంలో మరింత ఎక్కువ మందిని సైనికులుగా తీర్చిదిద్దే విధంగా తమ కళాశాల బృందం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందని తెలియజేశారు.

## వైభవంగా ఘంటసాల స్వరార్చన కార్యక్రమం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** హేలాపురి సింగర్స్ అసోసియేషన్ సమర్పణలో పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103 వ జయంతి సందర్భంగా ఘంటసాల స్వరార్చన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి డాక్టర్ లంక వెంకటేశ్వర్లు,విశిష్ట అతిథులుగా ఆలపాటి నాగేశ్వరరావు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు తదితరులు ఘంటసాల గాత్రం గొప్పదనాన్ని అభివర్ణించారు.ఆయన గొప్ప మానవతావాది అని, స్వాతంత్ర సమరయోధులు అని, పొట్టి శ్రీరాములు గారి మరణానంతర కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది అని వక్తలు కొనియాడారు. హేలాపురి సింగర్స్ అసోసియేషన్ సభ్యులు ఆలపించినటువంటి ఘంటసాల పాటలు శ్రోతలను అలరించారు. హేలాపురి సింగర్ అసోసియేషన్ సెక్రటరీ సెక్రటరీ సాతునూరి రవి,వై అర్జున్‌రావు, యజ్ఞ ప్రసాద్ శ్రీవల్లి సరస్వతి కందుల లక్ష్మీ వారి పాటలు శ్రోతలను అలరించాయి. మోహన్ లక్ష్మి, అంజన, లెనిన్, జాన్,పి కృష్ణ ప్రసాద్ వెంకట్రావు.పెదపాటి రామకృష్ణ, ఆనంద నాయుడు,గురు శర్మ,జంధ్యాల కళ్యాణశ్రీ, పుల్లాభట్ల పురుషోత్తం నివాళులు అర్పించారు.

# ఘనంగా హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం






**ఏలూరు,మేజర్ న్యూస్ :** 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావం దినోత్సవం ను ఘనంగా ఏలూరు జిల్లా ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏలూరు రేంజ్ జివిజి అశోక్ కుమార్ అతిథులుగా జంగారెడ్డిగూడెం ఎఎస్‌పి సుస్మిత ,అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు,ఏఆర్ అదనపు ఎస్పీ జి.ముని రాజా,డీఎస్పీ డి శ్రావణ్ కుమార్,డిటిసి డీఎస్పీ ప్రసాద్ మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ రవి చంద్ర ఏలూరు హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ కామెండెంట్ ఏ జోసోషిలకు ఆర్. ఐ సతీష్ పుష్ప గుచ్చుం లను అందించి ఆహ్వానం పలికారు.విశిష్ట అతిథి,అతిథులకు జిల్లా హెూంగార్డ్స్ గౌరవ వందనములు సమర్పించి కవాతును ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జంగారెడ్డిగూడెం ఎఎస్‌పి సుస్మిత మాట్లాడుతూ 63వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ గృహ రక్షక దళ సభ్యుల పోలీసు ఉద్యోగ నిర్వహణలో పోలీస్ సిబ్బందికి వెన్నెముకగా ఉంటూ విపత్కర పరిస్థితులులో వారి సేవలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు.జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు మాట్లాడుతూ గృహ రక్షక దళ సభ్యత్వాలు 1946వ సంవత్సరంలోని రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో అంకురార్పణ చేసినారని ,ప్రస్తుతం ఏలూరు జిల్లా వ్యాప్తంగా 401 మంది గృహ రక్షక దళ సభ్యులలో 312 మంది మగవారు 89 మంది మహిళలు ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారని తెలిపారు. హెూంగార్డ్ ఆర్గనైజేషన్ కమాండెంట్ ఏ.జోషి మాట్లాడుతూ ముందుగా 63వ వసంతాల పూర్తి చేసుకున్న నేపథ్యంలో హెూంగార్డులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా 41 మంది వివిధ విభాగాలలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏలూరు రేంజ్ ఐజి జీవిజి అశోక్ కుమార్ మాట్లాడుతూ హెూమ్ గార్డ్స్ ట్రాఫిక్ రెగ్యులేషన్, డ్రైవర్స్, కంప్యూటర్ ఆపరేటర్, శాంతి భద్రతల పరిరక్షణలో,నేరాలను ఆరికట్టడంలో హెూంగార్డ్స్ పోలీసులకు వెన్నుదన్నుగా నిలచి అందిస్తున్న సేవలు ప్రశంశనీయం అని, హెూంగార్డ్స్ లేకపోతే పోలీసు వ్యవస్థకు చాలా ఇబ్బందులు కలుగుతాయని అందుకునే హెూంగార్డులకు అన్ని విభాగాలలో శిక్షణ ఇవ్వాలని హెూంగార్డు కవాతు పోలీసు వారికి సమానంగా నిర్వహించడం వలన హెూంగార్డుల ను అభినందించారు. ఈ కార్యక్రమానికి ఏఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్ ,ఎస్.బి ఇన్స్పెక్టర్‌లు మల్లేశ్వర రావు ,ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు,ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు,త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు,ఆర్ఎస్ శైలు భాస్కరరావు సత్యనారాయణ వెంకట్, యూనిట్ డాక్టర్ ప్రవీణ్ ,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్ నాగేశ్వరరావు పోలీస్ అధికారులు ,హెూంగార్డు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బి.అది ప్రసాద్ ,డిటిసి డిఎస్పి సిహెచ్. జి.వి ప్రసాద్ రావు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, హెూంగార్డ్ యూనిట్ ఆర్ఎస్ఐ భాస్కరరావు, ఐటి కోర్ ఇన్చార్జ్ నరేంద్ర ,ఆర్ఎస్ఐలు ఏఆర్ఎస్ఐలు పోలీస్ సిబ్బంది హెూమ్ గార్డ్ మహిళా సిబ్బంది హెూమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# పనిచేయరు..ఎవరూ పట్టించుకోరు!






### గ్రామంలో ఎక్కడికక్కడ చెత్తాచెదారం
### పగలు రాత్రి తేడా లేకుండా రైతు
### రైతు భరోసా కేంద్రంలో వెలుగు తున్న లైట్లు

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** విద్యుత్తు పొదుపు చేయాలని ప్రభుత్వం భావిస్తు%శీ%టే కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల్లో పగలు రాత్రి తేడా లేకుండా నిరంతరాయంగా లైట్లు వేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కొన్నిచోట్ల ప్రభుత్వ కార్యాలయాల లేక శిధిలావస్థలో ఉన్న భవనాల అన్న చందంగా తుప్పలు పెరిగిపోయి అద్వాన్నంగా తయారయ్యాయి. ఇక గ్రామంలోని వీధులు అద్వాన్నంగా అపరిశుభ్రంగా తయారయ్యాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని జైనవారిగూడెం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రంలో లైట్లు పగలు రాత్రి తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. లైట్లు ఆరిపేవారు లేక ఆదివారం గాని మిగిలిన రోజుల్లో నిత్యం వెలుగుతూనే ఉంటున్నాయి. అధికారులు రారు అడిగేవారు లేకపోవడంతో ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగ సిబ్బంది ఆడిందే ఆటగా పాడిందే పాటగా తయారైంది. కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరూ లేకపోయినా ఫ్యాన్లు లైట్లు వేసి బయటకు వెళుతున్నారనే విమర్శలు ప్రజల నుండి వస్తున్నాయి. ఈ పంచాయతీ మండల కేంద్రానికి దూరంగా ఉండడంతో పట్టించుకునేవారు లేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. దీనికి తోడు గ్రామం అపరిశుభ్రంగా అధ్వానంగా ఉందని పట్టించుకునే వారు లేరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయితీ కార్యాలయం చుట్టూ తుప్పళ్లు చెత్తాచెదారం నిండిపోయి ఉందని పంచాయతీ దగ్గరే ఇలా ఉంటే గ్రామం ఎంత అందంగా ఉంటుందో ఈ ఫోటోని చుస్తే అర్థం చేసుకోవచ్చని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ప్రతి నెలలో ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేస్తున్న స్వచ్ఛభారత్ ఫోటోల్లో ఫోజులికే పరిమితమా అంటూ స్థానికులు హేళన చేస్తున్నారు. స్వచ్ఛభారత్ ఈ పంచాయతీకి వర్తించదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు గానీ పంచాయతీ సిబ్బంది గానీ కన్నెత్తైన చూడటం లేదని ప్రజలు మండిపడుతున్నారు. గ్రామాల్లో వీధిలైట్లు ఆపే నాధుడు కరువయ్యాడని ప్రజలు విమర్శిస్తున్నారు. జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీకి అతి సమీపంలో ఉన్న ఈ గ్రామం ఇలా ఉంటే పంచాయతీలోని గ్రామాలు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చని స్థానిక ప్రజలు చెబుతు న్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి జైనవారిగూడెం గ్రామం పై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## కొప్పర్రులో భవానీల గ్రామోత్సవం



నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ : మండలంలోని కొప్పర్రు గ్రామంలో భవాని మాలదారులు ఆదివారంగ్రామోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా అనేక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

## టిప్పర్ కిందపడి వృద్ధుడు మృతి



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామం నుండి ధర్మాజీగూడెం వస్తున్న చిన్ను వెంకటేశ్వరరావు (60) సంవత్సరాలు అనే వృద్ధుడు టిప్పర్ కిందపడి మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా ఘంటసాల సంగీత విభావరి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఘంటసాల సంగీత కళాశాల, ఏలూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వై.ఎమ్.హెచ్.ఏ హాలులో పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి సందర్భంగా ప్రముఖ నేపథ్య గాయకులు ఘంటసాలకి ,ప్రముఖ తొలి నేపథ్య గాయని రావు బాల సరస్వతీ దేవికి స్వర నివాళి అర్పించారు. ప్రఖ్యాత గాయనీమణి వి.రేవతీ రామ్ కుమార్ సంగీత సారథ్యంలో వి.మనస్విని ,ఘంటసాలసంగీత కళాశాల విద్యార్థినీ విద్యార్థులచే 'సంగీత విభావరి' మదిలోని మధురభావం పలికెను మోహన రాగం అనే టైటిల్ సాంగ్‌తో ప్రారంభమైంది.

ప్రముఖ నాట్యాచార్యులు కె.వి.సత్యనారాయణ,పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అవూరి సత్యనారాయణ, బివిఆర్ ళాక్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు, వై.యం.హెచ్.ఏ ఉపాధ్యక్షులు లయన్ వేమా కోటేశ్వరరావు, జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు, కృష్ణాసుజికి అధినేత నారా శేషు ముఖ్య అతిథులుగా సందేశాలిచ్చారు.వి. రామకుమార్ ,ఎండి ఖాజావలి సారథ్యం వహించిన ఈ కార్యక్రమానికి సాయి గణేష్ ,కీబోర్డు, పీహెచ్, కళ్యాణ్ ,తబలా నరేష్ (చిన్న),ప్యాడ్స్ వాయిద్య సహకారాన్ని అందించారు.

## దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్







నరసాపురం,మేజర్ న్యూస్: పట్టణంలోని రుస్తుంబాదలో శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దివంగత దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ,ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ కి స్థానిక యువత భారీ ఎత్తున స్వాగతం పలికారు. శెట్టిబలిజ సంఘ అభివృద్ధి, దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకి రాం,వై సిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు,ఎంఎల్సి కవురు శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ,టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు,యం పి పి మైలాబత్తుల సోనీ,గుత్తుల సాయి,విగ్రహ దాత పాలిక శ్రీనివాస్, చెల్లుబోయిన వాసు, గుత్తుల వాసు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను శెట్టిబలిజ యువత ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్డు దగ్గర నుండి ర్యాలీగా తీసుకువచ్చారు. చిట్టవరం సమీపంలో గజమాల వేయడంతో పాటు, మహిళలు హారతులు ఇచ్చారు.

## ఆక్రమణలు తొలగింపులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి





భీమవరం,మేజర్ న్యూస్ : భీమవరం పట్టణంలో వీరమ్మ పార్కు రైతు బజార్, , కొత్త బస్ స్టాండ్, రైల్వే జంక్షన్, ప్రకాశం చౌక్, జేపీ రోడ్డు, ప్రాంతాలలో ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రెవిన్యూ,మున్సిపల్ శాఖ అధికారులతో కలసి సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందరరేగా ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు, ఆక్రమణలు తొలగింపు, పారిశుధ్యం, కూరగాయల ధరలు నియంత్రణ విషయములలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పట్టణంలో ఉన్న వీరమ్మ పార్క్ అంతా కలియతిరిగే పరిశీలించారు. పార్కు లోపల లైటింగ్ పెట్టి బాగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కు లోపల ఫుడ్ కోర్టును పరిశీలించి వ్యాపారం ఎలా జరుగుచున్నది ఇంకా బాగా అభివృద్ధి చేయాలని నిర్వాహకులకు సూచించారు. అక్కడే ఉన్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు పని చేసే సమయంలో బ్లౌజులు, మాస్కులు, ధరించాలని సూచించారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు మీదకు షెడ్డులు నిర్మించి ఉన్న ఆక్రమణలు వెంటనే తొలగించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రైల్వే జంక్షన్ ఫ్లై ఓవర్ వద్ద డంపింగ్ చేస్తున్న చెత్త నంతా తొలగించి క్లీన్ అండ్ గ్రీన్ గా చేయాలని ఆదేశించారు. ప్రకాశం చౌక్ వద్ద పెద్దపేట ప్రాంతంలో తొలగించిన ఆక్రమణలు ప్రాంతమంతా క్లీన్ చేసి పార్కుల అభివృద్ధి చేయాలని అన్నారు.

చికెన్ షాపులు వ్యర్థాలు పాడేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జువ్వలపాలెం రోడ్డు రాయలం డ్రైన్ రోడ్డు ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు పరిశీలించారు. రైతు బజారు అంతా తిరిగి పరిశీలించారు. కూరగాయల ధరలు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు రేట్లు తెలిపే బోర్డ్స్ ప్రతి షాప్ వద్ద ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులును ఆదేశించారు. ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం రామచంద్రారెడ్డి, ఏసి పి ఎం శ్రీలక్ష్మి, టౌన్ సర్వే ఎస్ రమబాయి, శానిటేషన్ వర్కర్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రగడవరం మేజర్ పంచాయతీ విభజనపై అభిప్రాయ సేకరణ





**చింతలపూడి,మేజర్ న్యూస్ :**మండలంలోని ప్రగడవరం మేజర్ పంచాయతీగా ఉన్నగ్రామాల్లో మూడు పంచాయతీలు విభజించాలని, నూతనంగా పంచాయతీలను ఎంపీ, ఎమ్మెల్యే, ప్రోత్సాహంతో, స్థానిక నాయకుల సూచన మేరకు,జిల్లా కలెక్టర్‌కి వివరించారు. దానిపై స్పందించి, ఈ నెల 1వ తేదీన విభజించటకు ప్రభుత్వం వారిచే అనువతి ఇచ్చారు. ఆదివారం ఎన్డీఏ కూటమి నాయకుల ఆధ్వర్యంలో ప్రగడవ రంలో, సభ నిర్వహించి నాయకులతో, అభిప్రాయ సేకరణ చేశారు నూతనంగా వెలగలపల్లి, పొనుకుమాడు,పంచాయతీల, కొరకు అభిప్రాయం తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి,ఎర్రంపల్లి సొసైటీ చైర్ పర్సన్, తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి,ఎక్స్ ఎంపీటీసీ రాజారెడ్డి, ప్రదవరం పార్టీ సీనియర్ నాయకులు, సుధీర్ రెడ్డి, (అమ్ము),నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విభిన్నప్రతిభావంతునికి ఈ - ట్రై సైకిల్ అందచేసిన ఎమ్మెల్యే చింతమనేని

పెదవేగి, మేజర్ న్యూస్: అర్హత కలిగిన విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్ అందించడంతో పాటు వారి సంక్షేమానికి సైతం కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని చింతమనేని ప్రభాకర్ అన్నారు.దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పెదవేగి మండలం కొప్పాక గ్రామానికి చెందిన పరశా మంగయ్య అనే విభిన్న ప్రతిభావంతునికి ఎమ్మెల్యే ఈ ట్రై సైకిల్ ను అందచేశారు.ఈ సందరరేగా తనపై ఎంతో ఆప్యాయత చూపిన ఎమ్మెల్యే ప్రభాకర్‌కి పరాసా మంగయ్య కృతజ్ఞతలు తెలిపారు.



## నేడు ఏలూరులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

### – మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



ఏలూరు,మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను ఈ నెల 8వ తేదీ సోమవారం మండల, డివిజనల్, మున్సి పల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమా వేశం మందిరంలో డిసెంబర్, 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam. ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి,సమయానుకూలంగా పరిష్కారమవు తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు.

## నేడు ప.గో.జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్

### – మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగం చేసుకోవాలి



**భీమవరం,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదా రులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయి నా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సోమవారం ఈ నెల 8న కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనెశీయిఎ. ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్సైట్ నందు వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలోకూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.